

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,5 మే 2025

8 పేజీలు


## అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి పార్థసారధి



- త్రాగునీరు,పారిశుధ్యం,విద్యుత్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి
- భారీ వర్షాల కారణంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి

**నూజివీడు,మేజర్ న్యూస్ :** అకాల వర్షాలు కారణంగా అధికారులను అప్రమత్తంగా ఉండాలని, పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆదేశించారు.జిల్లాలో ముఖ్యంగా నూజివీడు నియోజకవర్గంలో అకాల వర్షం కారంగా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పటిష్టమైన భద్రత చర్యలు, సహాయ సహకార కేంద్రాలు, నివారణచర్యలు చేపట్టాలనీ అధికారులను ఆదేశించారు. జిల్లా,మండలఅధికారులు సమన్వయంతో

- తరువాయి 2లో..



## యుద్ధప్రాతిపదికన చెట్లు తొలగించాలి

- విద్యుత్ సౌకర్యం పునరుద్ధరించాలి
- అధికారులకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** భారీ వర్షాల కారణంగా ప్రజలు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ఏలూరు జిల్లాలో ఆదివారం ఉదయంకురిసిన భారీ వర్షాలకు తీసుకోవలసిన చర్యలపై వివిధశాఖల జిల్లాఅధికారులు, తహసీల్దార్లు,ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్లతో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఆదివారం కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలుల కారణంగా జన జీవనం స్తంభించకుండా జిల్లాయంత్రాంగం సమన్వయంతో పని చేయాలన్నారు. భారీ వర్షాలు, ఈదురు గాలుల కారణంగా చాలా ప్రదేశాలలో చెట్లు నేలకూలాయని,

- తరువాయి 2లో..

## ప.గో.జిల్లాలో ప్రశాంతంగా నీట్ యూజీ పరీక్షలు..

- నీట్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నాగరాణి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** జిల్లాలో నీట్ యూజీ పరీక్షలు ప్రశాంతంగా పూర్తి చేయడం జరిగిందని, 97.5శాతం హాజరైనట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాకు సంబంధించి తాడేపల్లిగూడెంలో ఏర్పాటుచేసిన రెండు నీట్ యూజీ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా ఏర్పాట్లు, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భద్రత, బందోబస్తు తదితర ఏర్పాట్లను పరిశీలించారు. నిట్ లో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో 1,128 పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 1,108 మంది,శశి ఇంజనీరింగ్ కళాశాలలో 758 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 739 మంది పరీక్షలు హాజరయ్యారు. మొత్తం 1,886 మంది పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 1,847పరీక్షలకు హాజరుకాగా, 39 మంది గైరు హాజరయ్యారు. పరీక్షలను

- తరువాయి 2లో..

## అకాల వర్షం-ప.గో.జిల్లాలో అపార నష్టం

- నేల వాలిన వృక్షాలు,పంట పొలాలు, మామిడికాయలు







**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్:** నియోజక వర్గంలో ఆదివారం ఉదయం ఉరుములతో కూడిన భారీ వర్షం, ఈదురు గాలులు, అపార నష్టాన్ని సృష్టించాయి. ఒక్కసారిగా వాతావరణంలో మార్పు వచ్చి చీకటి కమ్మింది. పెద్ద పెద్ద ఉరుములతో భారీ వర్షం కురిసింది.గాలి కూడా అపారంగా వేయడంతో భారీ వృక్షాలు నేల వాలాయి. దాల్వా పంట మాసూళ్లు ముమ్మరంగా జరుగుతూ ఉండగా వర్షం రావడంతో మిగిలిన కోతకు వచ్చిన పొలాలు నేలకొరిగాయి. ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు, వైర్లు తెగిపడ్డాయి. వృక్షాల రోడ్డుకి అడ్డంగా పడటం వల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడ్డాది. ఈదురు గాలులకు రేకుషెడ్‌లుఎగిరిపడ్డాయి.ఈ నియోజక వర్గంలో ప్రసిద్ధి చెందిన బంగినపల్లి మామిడి పండ్లు ఈదురుగాలులకు రాలిపోయాయి. కూరగాయల పాదులు అధికవర్షంవల్ల ముంపునకు గురయ్యాయి. వారంరోజులు వాతావరణం అనుకూలిస్తే వ్యవసాయ పొలాలు కోతలు పూర్తి అయ్యేవ నని అకాల వర్షం రావటంతో చేతికొచ్చిన పంట నేలపాలు అయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గాలులకు వృక్షాలు రోడ్డుపై పడటంతో నరసాపురంనుండి మొగల్తూరు వెళ్లే వెళ్లేవారు ఇబ్బంది పడ్డారు. నరసాపురం పాలకొల్లు రోడ్డు, నర్సాపురం భీమవరం రోడ్డుప్రధానమార్గాలలో చెట్లుకొమ్మలువిరిగి పడ్డాయి. భీమవరంనాలుగోవార్డ్ నరసయ్య అగ్రహారం భారీ వర్షానికి బీసీ హాస్టల్‌లో ఉండే చెట్టు కూలి వినోద్ కుమార్ అనే అతని ఆటో ధ్వంసం అయ్యింది. మొగల్తూరు, శేరేపాలెం,లంకలకోడేరు రోడ్లలో చెట్ల కొమ్మలు విరిగిపడటం వల్ల రాకపోకలకు అంతరాయము ఏర్పడ్డాది.

- తరువాయి 2లో..

## వర్ష బీభత్సానికి వాలిన చెట్లు - విద్యుత్‌కు అంతరాయం





**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** ఆదివారం ఉదయం కురిసిన అకాల వర్షానికి పెద్ద ఎత్తున ఈదురుగా లులు వేయడంతో చెట్లు నేలకొరిగాయి.నాగరాజు పేటకు వెళ్లే దారిలో కొబ్బరి చెట్టు విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ పై పడటంతో పెను ప్రమాదం తప్పింది. విద్యుత్‌శాఖకరెంటునిలుపుదల చేయడంతో పలుచోట్ల ప్రమాదాలు తప్పాయి, విద్యుత్ వైర్లపైచెట్లు అనేకచోట్లపడి తీగల తెగిపోయి జిన్నారు అలాగే కొన్ని పల్లె ప్రాంతాలలో ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కాగా విద్యుత్ పున:రుద్ధరణకు ఆశాఖ అధికారులు, సిబ్బంది నిమగ్నయ్యారు.

## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అకాల వర్షం - పలుచోట్ల కూలిన వృక్షాలు

- పంటలకు నష్టం - రైతుల ఆందోళన
- విద్యుత్‌కు అంతరాయం : ఏపీ ఈపీడీసీఎల్‌కు భారీ నష్టం

**ఏలూరు సూర్యబ్యూరో :** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని పలు గ్రామాల్లో ఆదివారం ఉదయం నుండి కారు మబ్బులు దోబూచులాడుతూ అక్కడక్కడ ఈదురు గాలులతో అకాల వర్షం పడడంతో రైతులు బెంబేలెత్తిపోయారు. గత వారం

- తరువాయి 2లో..





# ప్రశాంతంగా ముగిసిన నీట్ పరీక్షలు - 97 శాతం హాజరు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లాలో 5 పరీక్ష కేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగిందనీ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ఈమేరకు పరీక్ష మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటలవరకు కొనసాగింది. 97 శాతం మంది విద్యా ర్థులు హాజరయ్యారు. విద్యార్థులను 11 గంటల నుంచే కేంద్రంలోకి అనుమతించారు.లోపలికి అనుమతించే క్రమంలో విద్యార్థినులను క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లాలో మొత్తం 5 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో 1,200 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా ఇందులో 1,162 మంది హాజరవగా,మరో 38 మంది పరీక్షకు హాజరుకాలేదు.ప్రభుత్వం జూనియర్ కళాశాల,కోటదిబ్బ పరీక్ష కేంద్రంలో 240 మందికి గాను 232 మంది, కస్తూరిభా మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల, కోటదిబ్బ పరీక్ష కేంద్రంలో 360 మందికి గాను 347 మంది, సుబ్బమ్మదేవి మున్సిపల్ హైస్కూల్, ఆర్.ఆర్.పేట, పరీక్షా కేంద్రంలో 240మందికి గాను 234 మంది,కేంద్రీయ విద్యాలయ, గోపన్నపాలెం పరీక్ష కేంద్రంలో 240 మందికి గాను 235 మంది,ప్రభుత్వం ఉన్నత పాఠశాల, గోపన్న పాలెం, పరీక్షా కేంద్రంలో 120 మందికి గాను 114 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు.

## లక్ష్య సాధనకు మహర్షిని స్ఫూర్తిగా తీసుకోవాలి : జిల్లా కలెక్టర్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** లక్ష్య నిర్దేశంతో చేసే ఏ ప్రయత్నంలోనైనా విజయాన్ని సాధించవచ్చని భగీరథ మహర్షి నిరూపించారని జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి పేర్కొన్నారు. ఆదివారం ఏలూరు కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ జయంతి వేడుకల్లో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మహర్షి భగీరథ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నీటిని దివి నుంచి భువికి తెచ్చిన మహనీయుడు భగీరథ మహర్షి అని అన్నారు.ఆమహనీయుడును స్మరించుకోవడం, జయంతి వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. మహనీయుల గొప్పతనాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మహనీయుల జీవిత విశేషాలను ప్రజలకు తెలియ జేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం భగీరథ మహా మహర్షి వేడుకలను నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, సహాయ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ టి.వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య,కలెక్టరేట్,బి సి సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



ఏలూరు,మేజర్ న్యూస్ : శ్రీ వెంకటేశ్వర స్వామి వారి త్రిపుష్కర వైశాఖ మాస బ్రహ్మోత్సవాలు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు పాల్గొన్న శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి),ఈ కార్యక్రమంలో నాయకులు గుడి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంజుమన్ కమిటి సభ్యుల సేవలకు ఎమ్మెల్యే ప్రశంసలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** అంజుమన్ నూతన కమిటి సభ్యులు అనేక సేవాకార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం ఎంతో అభినంద నీయమని ఎమ్మెల్యే బడేటి చంటి ప్రశంసించారు. ఆదివారం ఏలూరు 1టౌన్‌లోని అంజుమన్ హాల్‌లో అంజుమన్ ఇ ముహాఫిజుల్ ఇస్లాం ఆధ్వర్యంలో ఉచిత ఖత్నా, మెడికల్ క్యాంప్ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి చంటి, పిల్లలకు పాలు,బ్రెడ్లు,మెడిసిన్‌ను పంపిణీ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ అంజుమన్ కమిటి ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అంజుమన్ ప్రెసిడెంట్ ఎండి జబివుల్లా, అంజుమన్ వ్యవహారాల అధ్యక్షులు రాజా అహ్మద్, ముఖ్య సలహాదారులు, కార్పొరేటర్ ఇలియాస్ పాషా, సెక్రటరీ అహ్మదులా షరీఫ్, కోశాధికారి షేక్ సిరాజ్ బాషా, జాకీర్ హుస్సేన్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య కారణాలతో మహిళ ఆత్మహత్య



ఏలూరు, మేజర్ న్యూస్ : అనారోగ్య కారణాలతో వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఏలూరు నగరంలోని రెండో పట్టణ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. చాణిక్యపురి కాలనీ రెండో వీధిలో నివాసం ఉంటున్న ముప్పన హనుమంతరావు భార్య ముప్పన పుష్ప (40) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నట్టు సమా చారం. ఆ బాధ భరించలేక ఆదివారం ఉదయం ఆమె ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహ త్యకు పాల్పడింది. టూ టౌన్ సిఐ అశోక్ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు ప్రారంభించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

# కొప్పుల వారి గూడెంలో రోడ్డు ప్రమాదం

### - యువకుడు మృతి, మరో వ్యక్తికి తీవ్ర గాయాలు



**పెదవేగి,మేజర్‌న్యూస్:** పని ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు యువకులను పాలవాహనం ఢీకొనడంతో ఒక యువకుడు ఘటనా స్థలంలోనే మృతి చెందగా మరో యువకుడు తీవ్ర గాయాల పాలైన ఘటన పెదవేగి మండలం కొప్పుల వారి గూడెం లో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. మృతి చెందిన వ్యక్తి పెదవేగి లో రైతు వద్ద పనులు చేస్తూ ఉన్న బీహార్ రాష్ట్రానికి చెందిన 25 గా గుర్తించారు. మరో యువకుడిని ఆసుపత్రికి తరలించారు.

## రామాలయంలో 'కూచిపూడి' శిక్షణ ప్రారంభం

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్ లోని శ్రీ విరాట్ విజయ ఆంజనేయస్వామి సహిత శ్రీ కోదండ రామాలయం మండపంలో కూచిపూడి నృత్య శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. శ్రీ రామాంజనేయ కూచిపూడి నాట్యం వారి సారథ్యంలో ది వెంకట్రాయ నాట్య బృందం కూచిపూడి, భరత నాట్య కళాకారులు డాక్టర్ శ్రీ సప్పా యశోదకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో 6 సంవత్సరాలు నుండి 25 సంవత్స రాలు వారి వరకు కూచిపూడి నృత్యం నేర్పిస్తారని, ఇప్పటికే 26మంది బాలబాలికలు చేరడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

ఈ వేసవి సెలవులలో కూచిపూడి నృత్యం నేర్చుకోవడం ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం కావడానికి ఇదొక సదవకాశంగా భావిస్తున్నామని పిల్లల తల్లిదండ్రులు పేర్కొన్నారు. ప్రారంభ కార్యక్రమంలో రామాలయం ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ అవకాశం కల్పించిన శ్రీ రామాంజ నేయ కూచిపూడి నృత్యం వారు సూరిశెట్టి కృష్ణ, కూచిపూడి, భరతనాట్య నృత్య దర్శకులు డాక్టర్ సప్పా యశోద కృష్ణకి ధన్యవా దాలు తెలియజేశారు.

## అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి పార్థసారధి

మొదటిపేజి తరువాయి

పనిచేసి ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండానివారణ చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ, పోలీసు, విద్యుత్, మెడికల్, అగ్రికల్చర్,ఇరిగేషన్,పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, అధికారు లందరూ సమన్వయంతో పని చేసి నష్టనివారణ చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ అంతరాయం, త్రాగునీరు,సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు, నూజివీడు నియోజకవర్గంలో హార్టికల్చర్ ,మామిడి పంట నష్ట వివరాలు పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. అవసరంమేరకుమెడికల్ క్యాంపులు, ఏర్పాటు చేయలన్నారు, ఆస్తి, ప్రాణ నష్టం కలుగకుండా పూర్తి భద్రతా చర్యలు చేపట్టాలన్నారు,రహదారుల అంతరాయం తక్షణమే నివారించాలన్నారు, అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు,

## యుద్ధప్రాతిపదికన చెట్లు తొలగించాలి

మొదటిపేజి తరువాయి

విద్యుత్ స్థంబాలు కూలి విద్యుత్ సరఫరాకు అంతరాయంకలిగిందని, అధికారులు యుద్ధప్రాతిపదికన వెంటనే స్పందించి జెసిబిల సహాయంతో చెట్లు తొలగించి రవాణాకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలన్నారు. అదేవిధంగా విద్యుత్ లైన్లకు మరమ్మత్తులుచేసి,విద్యుత్ సౌకర్యాన్ని పునరుద్దరిం చాలన్నారు. చెరువులు,కాల్వలకు గండ్లు పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బందితో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించుకోవాలన్నారు. గ్రామాలూ, పట్టణాలలో శిథిలావస్థలోఉన్న భవనాలు, కట్టడాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈదురు గాలులకు ప్రచార హోర్డింగ్‌లు వంటివి కూలి పోకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లు, మునిసిపల్ కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు.ధాన్యం తడిసిపోకుండా ఉండేలా రైతులకు టార్పాలిన్లు అందించాలన్నారు. కూలిపోయిన చెట్ల కారణంగా ట్రాఫిక్ నకు ఎటువంటి ఇబ్బందులు లేకుండావెంటనే కూలినచెట్లను తొలగించేం దుకు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన ప్రదేశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ప్రజలకు వైద్య సేవలందించాలన్నారు.

## ప.గో.జిల్లాలో ప్రశాంతంగా నీట్ యూజీ పరీక్షలు..

మొదటిపేజి తరువాయి

ప్రశాంతంగా పూర్తి చేయడానికి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ,మెంబర్ అద్నాన్ నయీం అస్మి పర్యవేక్షించగా,ఇతర సభ్యులు డిఆర్‌ఓ, డిఇఓ, ఐబి డిప్యూటీ ఎస్పీ, డి.ఐ.ఓ., పాల్గొన్నట్లు తెలిపారు. జిల్లాలో పరీక్షలను సజావుగా పూర్తి చేయడానికి విధులను నిర్వర్తించిన అధికారులకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ వెంట డిఆర్‌ఓ మొగిలి వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, తాడేపల్లిగూడెం ఆర్డిఓ కతీబ్ కౌసర్ భానో, పరీక్షల కోఆర్డినేటర్ ఎన్.జయరామ్, ఉన్నారు.

## అకాల వర్షం-ప.గో.జిల్లాలో అపార నష్టం

మొదటిపేజి తరువాయి

ఇదిలా ఉండగా రైతులకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని వైయస్ పాలెం సర్పంచ్ యర్రంశెట్టి నాగముత్యమాంబ, రైతుసంగం జిల్లానాయకులు యర్రంశెట్టి నాగేశ్వరరావు, సంధి నరసింహరావు లు తెలిపారు.

### ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అకాల వర్షం - పలుచోట్ల కూలిన వృక్షాలు

మొదటిపేజి తరువాయి

రోజులుగా రైతులు ధాన్యం ఆరబోతలో నిమగ్నమై ఉండగా, రెండు రోజులుగా వాతావరణం మార్పులతో ఉరుకులు, పరుగులు పెడుతున్నారు. జిల్లా కేంద్రా లైన ఏలూరు, భీమవరం తోపాటు దాదాపు అన్ని ప్రాంతాలలో వర్షంతో విద్యుత్ సరఫరా కు తీవ్ర అంతరాయం కలిగింది. వృక్షాలు భారీగా రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో, ట్రాన్స్ఫార్మర్లపై పడడంతో అటు విద్యుత్ సరఫరాకు ఇబ్బంది ఏర్పడడంతో పాటు శాఖకు భారీగా నష్టం జరిగింది. విద్యుత్ శాఖ అధికారులు పునరుద్ధరణ పనుల్లో విద్యుత్ సరఫరా చేశారు. వరి, మామిడి, మొక్కలన్న తదితర అనేక పంటలకు తీవ్ర నష్టం జరిగింది. కళ్లాల్లో ఉన్న ధాన్యం ఇంకా పూర్తిగా అమ్ముడు పోక, తడిచిన ధాన్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వాటిపై బరకాలు కప్పుతూ, గోనె సంచుల్లో నింపుతూ తీవ్ర ఆందోళనలో ఉన్నారు. కనుక ప్రభుత్వం ఈ అకాల వర్షం నష్టాలను అంచనా వేసి రైతుల కష్టాలు,నష్టాలు పరిష్కరించాల్సి ఉంది. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాల్సి ఉంది.

# రైతులు ఆరబెట్టుకున్న ధాన్యాన్ని పరిశీలించిన జేసి




**– సేకరణ 2.50 లక్షల మెట్రిక్ టన్నులకు లక్ష్యం పెంపు**

**దెందులూరు,మేజర్ న్యూస్ :** దెందులూరు మండలం కొవ్వలిలో ఆదివారం రైతుల ఆరబెట్టుకున్న ధాన్యాన్ని పరిశీలించి, రైతుల సమస్యలను జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి అడిగి తెలుసుకున్నారు. రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని వెంటనే లిఫ్ట్ చేసేందుకు అవసరమైన లారీలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. రైతు సేవ కేంద్రాల్లో దాన్యం సేకరణ లక్ష్యాలను పెంచేందుకు ఆదేశాలు జారీ చేశామన్నారు. వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు తగినన్ని టార్పలిన్స్ అందించాలని రైతు సేవా కేంద్రం సిబ్బందిని ఆదేశించారు.రైతుల విజ్ఞప్తి మేరకు జిల్లాలో ధాన్యం సేకరణ లక్ష్యాన్ని 2.50 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శని, ఆదివారం వచ్చిన అకాల వర్షాలకు గాను రైతులు వద్దనుండి ధాన్యం కొనుగోలుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందకుండా వారి సమీపంలో ఉన్న రైతు సేవా కేంద్రంలో వారి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాల్సిందిగా తెలిపారు. జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల మేనేజర్ పి.శివ రామమూర్తి ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వై భాను ప్రతాప్ రెడ్డి,పలువురు వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మొదటి విడత పుస్తకాల పంపిణీ పూర్తి



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యాలయం, తాడేపల్లిగూడెం వారు తెలియజేసిన సమాచారం ప్రకారం 48 మండలాలకు అవస రమైన 9, 31, 957 పుస్తకాలు తమ డిపో కి వచ్చినట్లు మేనేజర్ భాస్కరరావు తెలియజేశారు. 41 మండలాలకు పూర్తిస్థాయిలో 6,44,126 పుస్తకాలు అందజేశారు. ఏలూరు, లింగపాలెం కుక్కునూరు ఏలూరుపాడు నిడదవోలు దెందులూరు భీమడోలు మండలాలకు పుస్తకాల పంపిణీ చేయబోతున్నట్లుగా తెలియ జేశారు. రెండు దశలలో ఈ పుస్తకాల పంపిణీ చేస్తూ ఉండగా మొదటి సెమిస్టర్ కు సంబంధించిన పుస్తకాలను 12,44,861 అవసరం కాగా 9, 31,957 పుస్తకాలు 48 మండలాలకి అందించగలు గుతున్నామని తెలియజేశారు. 9, 10 తరగతి లకు సంబంధించి హిందీ పుస్తకాలు సిలబస్ నందు మార్పులు రావడంతో వాటి స్థానంలో నూతన పుస్తకాలు తయారుచేసి విద్యార్థులకు అందిస్తున్నామని మిగిలిన అన్ని రకాల పుస్తకాలు పాతవి కావడంతో పూర్తిస్థాయి పంపిణీ జరిగిందని తెలిపారు.

## వెల్డింగ్ పనులు చేస్తూ విద్యుత్ ఘాతానికి గురైన వ్యక్తి మృతి



దెందులూరు,మేజర్ న్యూస్ : రేకుల షెడ్డు పై వెల్డింగ్ పనులు చేస్తూ విద్యుత్ ఘాతానికి గురైన వ్యక్తి పైనుండి కిందికి జారిపడి మృతి చెందిన ఘటన ఆదివారం సాయంత్రం దెందులూరు గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికంగా తాపీ పనులు చేస్తూ భార్యతో కలిసి జీవించే తాని కొండ జార్జి (50) తన ఇంటి రేకుల షెడ్డు మరమ్మతు పనులు చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై షెడ్ పై నుండి కింద పడ్డాడు. తలకు బలమైన గాయం కావడంతో అతను ఘటన స్థలంలోనే మృతి చెందాడు. దెందులూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భగీరధుని స్ఫూర్తితో అనుకున్నది సాధించవచ్చు

**– డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు**



**భీమవరం,మేజర్ న్యూస్ :** కలెక్టరేట్లోని వశిష్ట సమావేశపు మందిరంలో ఆదివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన భగీరథ మహర్షి జయంతి వేడుకల కార్యక్రమంలో భగీరథ మహర్షి చిత్రపటానికి డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపస్సుతో గంగను దివి నుంచి భువికి దించిన భగీరథుడు మహ తపస్వీ అన్నారు. పట్టుదలకు మారుపేరుగా నిలిచారని,ఆయనను స్ఫూర్తిగా తీసుకొని చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చని అన్నారు. భగీరథుడు మహా జ్ఞాని అని, దీక్షకు, సహనానికి ప్రతిరూపం అని అన్నారు. నేటి యువత లక్ష్యసాధనకు భగీరథ మహర్షినీ ఆదర్శంగా తీసుకోవాలని డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బి.సి సంక్షేమ శాఖ అధికారి కె.వెంకటేశ్వర రావు, బీసీ సంక్షేమ శాఖ వసతి గృహం అధికారి సిహెచ్ మోహన్ రావు, కడలి శ్రీనివాస్, కె ఎస్ డి.ప్రసాద్, బి లక్ష్మీ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు తడిసిన ధాన్యం కొనుగోలుకు చర్యలు

**– జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**




**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** మండలంలో ఆగర్తి పాలెం గ్రామంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పర్యటించారు. అకాల వర్షాల కారణంగా కల్లాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం అని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. రైతులు తడి, పొడి ధాన్యమును వేరు చేసి రైతు సేవా కేంద్రాల ద్వారా విక్రయించుకోవాలని అన్నారు. మిల్లర్స్ తడిసిన ధాన్యాన్ని సేకరించి రైతులను ఆదుకోవాలని సూచించారు, దీనికి మిల్లర్స్ అందరూ సహకరిస్తామని అన్నామని తెలిపారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందకుండా రైతులు పండించిన ధాన్యాన్ని సమీపంలో ఉన్న రైతు సేవా కేంద్రాల ద్వారా అమ్ముకోవాలని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గోనె సంచులు అందుబాటులో ఉంచాలని అన్నారు. వాహనాలను, హమాలీలను సిద్ధముగా ఉంచాలని ఆదేశించారు.ఈ సందర్భంలో ఆర్డిఓ దాసిరాజు, ఎంఏఓ కె.రాజశేఖర్, వీఆర్వోలు, విఏవోలు, రైతులు, తదితరులు ఉన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ : జిల్లా కలెక్టర్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ 5వ తేదీ సోమవారం జిల్లా స్థాయితో పాటు మండల,డివిజనల్, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు,డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకో వచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ఆర్య వైశ్య కళ్యాణ మండప 25వ రజతోత్సవం




**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మంటప ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 25వ రజితోత్సవ సభను సమాజ సేవా భూషణ్ సేవా రత్న చైర్మన్ బొండాడ రామ్మోహన్రావు ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామం తాతయ్య,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరూ కలిసి పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న క్షేత్రంలో కళ్యాణ మండపాన్ని నిర్మించుకొని 25 వసంతాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని క్షేత్రానికి వచ్చే భక్తులకు వసతిని నిత్యాన్నదానాన్ని అందజేస్తాం ఎంతో శుభసూచకమని వారు అన్నారు. ఈ క్రమంలో ఆర్యవైశ్య కార్యదర్శి మానేపల్లి సత్యనారాయణ, కోశాధికారి యిమ్మడి శ్రీనివాసరావు, నిత్య అన్నదాన ఇంచార్జ్‌లు యిమ్మడి రత్నాజీ, యిమ్మడి నాగబాబు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సామరస్య వాతావరణం నెలకొల్పేలా సహనంతో ఉండాలి




**– ధర్మాజీ గూడెం గ్రామ సభలో సిఐ రాజశేఖర్,ఎస్సై వెంకన్న**

**లింగపాలెం,మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల పై జంగారెడ్డిగూడెం డీఎస్పీ యు. రవిచంద్ర పర్యవేక్షణలో చింతలపూడి ఇన్స్పెక్టర్ సిహెచ్. రాజశేఖర్ ఆదివారం లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ గ్రామస్తులతో ముఖా ముఖీ సమావేశమై ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో సామరస్య వాతావరణం నెలకొల్పేలా ప్రతి ఒక్కరు సహనంతో మెలగాలని, ఏదైనా చిన్నపాటి సమస్యలు ఏర్పడితే సదరు విషయంలో పోలీసులను సంప్రదించాలని సూచించారు. నేరాల నివారణకు గ్రామాల్లో సీసీటీవీ ఏర్పాటు అవసరమని,అది నిఘా పటిష్టతను పెంచుతుందని వివరించారు. పేకాటలు, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు.మత్తు పదార్థాల దుర్వినియోగం నివారణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.అత్యవసర పరిస్థితులలో ప్రజలు డయల్ 112 కు సమాచారాన్ని ఇచ్చిన వెంటనే పది నిమిషాలు వ్యాధిలో పోలీసు వారు సహాయ సహకారాలు అందిస్తారని,సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని, మోసపూరిత ఫోన్ కాల్స్, లోన్ ఆఫర్లు,తక్కువ పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని చెప్పే పథకాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.సైబర్ మోసాలకు ఎవ్వరైనా గురైన పక్షంలో టోల్ ఫ్రీ నెంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇన్స్పెక్టర్ సిహెచ్.రాజశేఖర్ మాట్లాడుతూ, పోలీసు శాఖ ప్రజలతో మమేకమవుతూ, భద్రతతో పాటు మానవీయతను కూడ చాటిచెప్పే లక్ష్యంతో ఇటువంటి గ్రామ సభలను ఏలూరు జిల్లా ఎస్పీ ఆదేశాలపై కొనసాగిస్తామని తెలిపారు.

# మండలంలో పలు చోట్ల కూలిన వృక్షాలు





**– తొలగిస్తున్న అధికారులు**

**– అకాల వర్షంతో విద్యుత్‌కు అంతరాయం – భారీ నష్టం**

**భీమడోలు,మేజర్‌న్యూస్ :** మండలంలో ఆదివారం కురిసిన అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా ట్రాన్స్‌కోకు రూ.10 లక్షల రూపాయల వరకు ప్రాథమిక అంచనాల మేరకు నష్టం వాటిల్లిందని అధికారులు తెలిపారు. ఆస్తి నష్టాల పూర్తి వివరాలు తెలియవలసి ఉంది. వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఆదివారం రాత్రి సమయానికి గృహ సర్వీసులోకి విద్యుత్ పునరుద్ధరణ కార్యక్రమాలు భీమడోలులో తుది దశకు చేరుకున్నాయి. వ్యవసాయ విద్యుత్తు సరఫరాకోసంపునరుద్ధరణ పనులు సోమవారం ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. అప్పటివరకు ట్రాన్స్‌కోకు జరిగిననష్టం పూర్తిస్థాయిలో తెలిసేఅవకాశం లేకుండా పోయింది. ప్రాథమిక అంచనాల మేరకు పొలసానిపల్లిలో ఆరు విద్యుత్ స్తంభాలు, అంబరుపేట పంచాయతీ పరిధిలో రెండు విద్యుత్ స్తంభాలు ధ్వంసం అయ్యాయి. వీటికి గల కండక్టర్లు కూడా పాడయ్యాయి. ఈ నేపథ్యంలో పొలసానిపల్లి గ్రామ సర్పంచ్ షేక్ రహీమా బేగంహసేన విద్యుత్ స్తంభాలకు , కండక్టర్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇదేవిధంగా మురుగు కాలువల పూడికతీత, రోడ్లపై నిలిచిన వర్షపు నీటిని మళ్లించి, క్రమబద్ధీకరించే కార్యక్రమాల్ని చేపట్టారు. పోలీస్ స్టేషన్ రోడ్‌లో సుమారు 1250 మీటర్ల పొడవు గల విద్యుత్ కండక్టర్లు పాడైన కారణంగా, నూతన కండక్టర్ల ఏర్పాటు ముమ్మరంగా కొనసాగు తుంది. ఇదేవిధంగా మండల పరిధిలోని ఇతర ప్రాంతంలో సైతం ఈతరహాలో పాడైన కండక్టర్ల మార్పిడి కార్యక్రమం కొనసాగు తుంది. పాడైపోయిన ట్రాన్స్ఫార్మర్ల అంచనా వేసే కార్యక్రమం ఇబ్బంది కొనసా గిస్తున్నారని, ట్రాన్స్ కో భీమడోలు సహాయ ఇంజనీర్ శివాజీ తెలిపారు. కాగా భీమడోలు మండలం గుండుగొలను గ్రామంలో భారీ వర్షాలకు వృక్షాలు కూలిపోయాయి. వాటినిఅధికారులు తొలగించే ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

# యోగాసనలో బంగారు పతక విజేతను సత్కరించిన ఆరా ఫౌండేషన్



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** 2వ ఆసియా యోగాసన చాంపియన్ షిప్ లో భారత్‌కు బంగారు పతకాన్ని సాధించిన బాలం శిరీషను ఆరా ఫౌండేషన్ యోగ సాధకులు ఘనంగా సన్మానించారు.ఆదివారం ఉదయం సత్యవతి నగర్ రోడ్‌లో గల శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా ఆద్యాత్మిక పీఠము నందు ఆరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, నేషనల్ యోగాసన కోచ్ అండ్ జడ్జ్ కరిబండి రామకృష్ణ, శిష్య బృందం సభ్యులు శిరీషని ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ సందర్భంలో యోగా గురువు రామకృష్ణ మాట్లాడుతూ శిరీష చాలా సంవత్సరాలుగా కఠోరమైన సాధన చేసిన దానికి ప్రతిఫలమే ఈ బంగారు పతకం భారత్ కు వచ్చినదని తెలిపారు. యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తరుపున 2023లో రాజస్థాన్ రాష్ట్రంలో జోధ్ పూర్‌లో జరిగిన నేషనల్ చాంపియన్ షిప్‌లో శిరీష మూడవ స్థానంలోరజతపతకం సాధించిందని అప్పటి ఆంధ్రప్రదేశ్ టీంకి రామకృష్ణ మానేజర్ గావ్యవహరించారని గుర్తుచేశారు. గ్రంధి ప్రసాద్ మాట్లాడుతూ శిరీష ని మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. చిక్కాల అంబిక, రేణుక,రేఖా,దేవి మొదలగు మహిళా యోగ సాధలు పూల మాలవేసి శాలువతో సత్కరించారు.ఈకార్యక్రమంలో నున్నా నాగేశ్వరరావు, రాంబాబు, వెంకట్, సూరిబాబు, పాదం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. సన్మాన గ్రహీత బాలం శిరీష మాట్లాడుతూ తాడేపల్లిగూడెం యోగ కుటుంబ సభ్యులు చూపించిన ఆదరణ, ప్రేమ తన హృదయంను చాలా స్పందించేలా చేసిందని స్వచ్ఛమైన ప్రేమతో పెద్దలు, మహిళలు తనను సత్కరించారని ఎప్పటికీ మీ ప్రేమను గుర్తుంచుకుంటానని చెప్పారు.

# ప్రజా సేవలో తాము సైతం... అంటూ పోలీసుల కృషి





**– ఇతర శాఖలతో సమన్వయం : వృక్షాల తొలగింపు**

**కైకలూరు,మేజర్ న్యూస్ :** భానుడి భగభగలకు ప్రజలు అల్లాడుతున్న వేళ ఆదివారం అనుహ్య మార్పుతో భారీగా ఈదురుగాలులతో,మెరుపులతో కూడిన గాలి వాన బీభత్సంతో భారీ వృక్షాలు నేలకొరిగాయి. సుమారు రెండుగంటలపాటు కురిసిన భారీ వర్షంతో స్థానికతాసిల్దార్ కార్యాలయం. వెలమపేట. ఆటపాక ప్రాంతాల్లో వర్షపు నీరు రోడ్ల పైకి చేరింది. ఈదురు గాలుల తీవ్రతకు విద్యుత్ సరఫరా తీవ్ర అంతరాయం ఏర్పడింది. కైకలూరు రైతు బజార్ దగ్గర పెద్ద పెద్ద గాలులు వర్షము కారణముగా జాతీయ రహదారిరోడ్డుకు అడ్డంగా పడిన పెద్ద వృక్షాలను తొలగించారు. దీనితో ట్రాఫిక్ ఎటువంటి అంతరాయాలు లేకుండా చేసిన రోడ్ సేఫ్టీ మొబైల్ 8 సిబ్బంది. ప్రజల సౌకర్యం మరియు భద్రత కోసం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.రవికుమార్ ఆధ్వర్యములో వృక్ష తొలగింపు ప్రత్యేక కార్యాచరణ నిర్వహించినారు. ప్రజల భద్రతకు ప్రమాదకరమైన పరిస్థితిని గమనించిన వెంటనే రోడ్ సేఫ్టీ మొబైల్ 8 సిబ్బంది బాలాజీ,గోవిందులు జెసిబిల సాయంతో వృక్షాలను తొలగించినారు. టౌన్ పోలీసు అధికారులు సదరు ప్రాంతంలో రోడ్డును ఇతరశాఖల అధికారులతో సమన్వయం చేసుకుని వృక్షాలను తొలగించారు. రోడ్డుపై పడిపోయిన 8పెద్ద వృక్షాలను తొలగించడంతో పాటు,ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకున్న పోలీస్ సిబ్బంది.వృక్షాలను తొలగించిన విషయంలో ప్రజలు పోలీస్ సిబ్బందిని అభినందించినారు.

## విద్యార్థులకు నృత్యంలో శిక్షణ



**పెదపాడు,మేజర్ న్యూస్ :** పెదపాడు శాఖా గ్రంథాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం విద్యార్థిని, విద్యార్థులకు నృత్య శిక్షణలో భాగంగా రీసోర్స్ పర్సన్ పి.రవీంద్ర బాబుచే డాన్స నేర్పించడం జరిగినది. అనంతరం ఇండోర్ గేమ్స్ లో భాగంగా క్యారమ్స్ ఆట నేర్పించి ఆడించుట జరిగింది.ఈ కార్యక్రమమునకు10 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో జరిగింది.

## 10 వరకు ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు



**నరసాపురం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎస్సీ కార్పొరే షన్ ద్వారా వివిధ యూనిట్ల కింద రుణ సహాయం పొందగోరు అభ్యర్థులు ఈ నెల 10 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య తెలిపారు. ఏప్రిల్ 14 నుండి ఆన్లైన్ ప్రక్రియ ప్రారంభమైందని ఆయన తెలిపారు. ఆధార్ కార్డు కలిగి, 21సం నుండి 50 లోపు వయసు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆయన తెలిపారు. ఆన్లైన్ ప్రక్రియ అనంతరం సంబంధిత శాఖ అధికారులు, బ్యాంకు సిబ్బంది ముఖాముఖిలు నిర్వహించిన అనంతరం రుణాలు పొందేందుకు అభ్యర్థులను ఎంపిక చేస్తారన్నారు.40 నుండి 50 శాతం సబ్సిడీతో యూనిట్లకు రుణం పొందవచ్చును అన్నారు. రవాణా శాఖ సంబంధించి రుణ సహాయం పొందగోరు వారు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. వ్యవసాయ పనిముట్లకి సంబంధించి రుణం పొందాలనుకునేవారు ఐదుగురు సభ్యులుగా ఏర్పడితే 10 లక్షల వరకు సహాయం పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈనెల 10వ తేదీ ఐదు గంటల లోపు ఆన్లైన్లో నమోదు చేసుకున్న వారు ముఖాముఖిలకు అర్హత సాధిస్తారని కమిషనర్ తెలిపారు.

## కులగణన సర్వే నిర్వహించడం అభినందనీయం



**ఇరగవరం మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం నిర్వహించదలచిన సర్వేలో కులగణన సర్వే నిర్వహించడం అభినందనీయమని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జోన్ 2 ఇంచార్జ్ ఏలూరి అశోక్ కుమార్ అన్నారు. బి.సి.ల సమస్యే భారదేశం సమస్య అంటూ బి.సి.లు ఆర్థిక, రాజకీయ, సామజిక సమస్యలపై నిరం తరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంతా అంటూ బి.యస్పిఅనేక పోరాటాలు చేసిందని అన్నారు బి.సిలకు విద్య, ఉద్యోగ రంగాలలో 52శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. బి.సిలు రాజ్యాధికారం పొందెందుకు ఆవసరమైన చట్టసవరణ చేయాలని కోరారు. మాన్యశ్రీ కాన్షిరాం పోరాటం చేసి బి.సిలకు విద్య, ఉద్యోగ రంగాల్లో 27శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు వి.పి సింగ్ నెత్రుత్వంలో బి.సి.లకు రిజర్వేషన్ సవరణ చేసారని అశోక్ కుమార్ చెప్పారు.

అయన మరణానంతరం మాయావతి బి.సిలకు కులగణన చేసి వారికీ రావలసిన వాటా వారికీ ఇవ్వాలని డిమాండ్ చేసారన్నారు. బహుజన సమాజ్ పార్టీ 2సంవత్సరాల నుండి జనగణలో కుల గణన చేయాలని పోరాటం చేస్తుంటే ఇప్పటికి సాధించగలిగమని చెప్పారు. బి.సల రిజర్వేషన్‌లో ప్రభుత్వం చొర్వ చూపించి త్వరగా పూర్తిచేయాలనీ కోరారు.

# అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్





**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లాలో భారీ వర్షాలు, ఈదురు గాలుల హెచ్చరిక వాతావరణ శాఖ జారీ చేసిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగాన్ని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అప్రమత్తం చేశారు. భారీవర్షాలు ప్రారంభం కాగానే కలెక్టరేట్ కు చేరుకొని కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో వివిధ న్యూస్ చానెల్స్ ప్రసారం అయ్యే ఏలూరు జిల్లాలో భారీ వర్షాల కారణంగా చెట్లు,విద్యుత్ స్తంబాలు కూలడంవంటి అంశాలను పరిశీలించి వెంటనే తక్షణచర్యలుతీసుకోవాలని సంబంధిత అధికారులకు సెల్ ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు.

ఏలూరు నగరం, భీమడోలు మండలం గుండు గొలను,ద్వారకాతిరుమల, జంగారెడ్డిగూడెం, చింతలపూడి,నూజి వీడు, తదితర ప్రాంతాలలో చెట్లు కూలి ట్రాఫిక్‌నకు ఆటంకంగా ఉందని, విద్యుత్ స్తంబాలు పడిపోవడంతో విద్యుత్‌సరఫరాకు ఆటంకం కలిగిందని వచ్చిన అంశాలపై కలెక్టర్ వెంటనే స్పందించారు.సంబంధిత శాఖల అధికారులకు వెంటనే సెల్ ఫోన్ ద్వారా ఫోన్ చేసి జెసిబిల సహాయంతో చెట్లుతొలగించి ట్రాఫిక్‌నకు ఎటువంటిఆటంకంకలగకుండా చూడాలని, విద్యుత్ స్తంభాలకు పునరుద్ధరించి విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అధికారులు కూడా మీడియా గ్రూప్‌లలో వచ్చే అంశాలను పరిగణనలోనికి తీసుకుని, తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయము చేసుకుని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# పోలవరంలో భారీ వర్షం

**- తడిసిన వరి,మొక్కజొన్న పంటలు**



**పోలవరం,మేజర్ న్యూస్ :** పోలవరం మండలంలో ఆదివారం ఉదయం ఉరుములు వేవో మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. పోలవరం మండలంలో పోలవరంలో ప్రాజెక్టు రోడ్డు,పట్టిసీమ కొత్తపట్టిసీమ, గూటాల, పాతపోలవరం, బంగారమ్మపేట ప్రాంతాల్లో రోడ్లపై ఆరబెట్టిన వరి,మొక్కజొన్న పంటలు వర్షానికి తడిసిపోయాయి. కొంతమంది రైతులు కురిసిన వర్షానికి పంటలు తడవకుండా బరకాలు కప్పి కాపాడుకున్నారు. పోలవరం పంచాయతీలో మెయిన్ రోడ్డు, బిసి కాలనీ,బెస్తావీది, బాపూజీ కాలనీ, కొత పేట కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థలు అస్తవ్యస్తంగా మారి నీరు నివాసాలమధ్య నిలిచి ప్రజలుఅవస్థలకు గురయ్యారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వెనుక ఉన్న చేపల అమ్మకాలు,మాంసం అమ్మకాల కబేళా షెడ్లు శిధిలమై రేకులు కన్నాలు పడి వర్షం కురుస్తుండడంతోవ్యాపారులు కొనుగోలుదారులు అబ్బందులకు గురయ్యారు. పంచాయతీ అధికారులు, పంచాయతీ పాలక వర్గం పన్నులు వసూళ్ళు చేసే శ్రద్ధలో కాస్తయినా షెడ్డుల మరమ్మతు పనుల్లో చూపిస్తే బావుంటుందని పలువురు కోరుతున్నారు.

## ఆరోగ్య పరిరక్షణకు నవ్వు దోహదం



**భీమడోలు,మేజర్‌న్యూస్:** భీమడోలు శాఖా గ్రంధాలయంలో గ్రంథ పాలకులు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు ఆదివారంతో ఐదవ రోజుకు చేరుకున్నాయి.

ఈసందర్భంగా ప్రపంచ నవ్వుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆరోగ్య పరిరక్షణకు నవ్వు సహకరిస్తుందని గ్రంథ పాలకులు పేర్కొన్నారు. ఇదే క్రమంలో సైన్స్,జనరల్ నాలెడ్జ్, లెక్కలు సబ్జెక్టులపై గ్రంథ పాలకులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

సామాజిక కార్యకర్త, ఉపాధ్యాయులు మండే సుధాకర్ నీతి కథల గురించి వివరించారు.పుస్తక సమీక్షను విద్యార్థులతో చేయించారు. నిజ జీవితంలో నీతి కథలు ప్రాముఖ్యతను వివరించారు.

# ధాన్యం కొనుగోలులో రైతులు అధైర్య పడవద్దు

**- ధాన్యం సేకరణ 2.50 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యం పెంపు : జేసి**



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** భీమడోలు జాతీయ రహదారి పొలసానిపల్లి వద్ద రైతుల ఆరబెట్టుకున్న ధాన్యాన్ని ఆదివారం జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి పరిశీలించారు.వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు తగినన్ని టార్పలిన్స్ అందించాలని రైతు సేవా కేంద్రం సిబ్బందిని ఆదేశించారు.రైతుల విజ్ఞప్తి మేరకు జిల్లాలో ధాన్యం సేకరణ లక్ష్యాన్ని 2.50 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శని, ఆదివారం వచ్చిన అకాల వర్షాలకు గాను రైతులు వద్దనుండి ధాన్యం కొనుగోలుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందకుండా వారి సమీపంలో ఉన్న రైతు సేవా కేంద్రంలో వారి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాల్సిందిగా తెలిపారు. జిల్లాలో ఇంతవరకు రైతు సేవా కేంద్రాలు ద్వారా 51,32,300 గోనే సంచులను రైతులకు సరఫరా చేసి ఇంతవరకు 2.05 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. రైతుల కోరిక మేరకు పెంచిన లక్ష్యానికి అనగా 0.45 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యానికిగాను 11.25 లక్షల గోనెసంచాల అవసరం కాగా ప్రస్తుతం 8,95,410 గోనే సంచులు రైతు సేవా కేంద్రాల వద్ద రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న అన్ని రైస్ మిల్లుల యాజమాన్యాలు రైతుల వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల మేనేజర్ పి.శివరామమూర్తి ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్,జిల్లా పౌర సరఫరాల అధికారి వై భాను ప్రతాప్ రెడ్డి,పలువురు వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఒక్కచోట చేరిన పూర్వ విద్యార్థులు

**- 29 ఏళ్ల తరువాత కలిసిన అపూర్వ మిత్రులు**



**పెదవేగి, మేజర్ న్యూస్:** 29ఏళ్ల తరువాత వారంతా ఒక్కచోట చేరారు. రోజంతా ఆడి,పాడి,నాటిమధురస్మృతులను నెమరువేసుకున్నారు. నాటి కలలను ఎంతవరకు సాకారం చేసుకున్నారు.. ఎవ్వరెవ్వరుఎలాంటి స్థితిలో ఉన్నారు.. కుటుంబం, పిల్లలువంటి సంగతులను చర్చించుకున్నారు. చివరకు సాయంత్రాని వదిలి వెళ్లలేక,బరువెక్కిన హృదయాలతోభారంగాకదిలివెళ్లారు. పెదవేగి మండలం కూచినపూడి జిల్లాపరిషత ఉన్నత పాఠశాల లో 1996-97 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసి, ఎక్కడెక్కడో స్థిరపడిన నాటి విద్యార్థులు 29ఏళ్ల తరువాత తాము చదివిన పాఠశాలలో కలుసుకున్నారు.

నాడు వదిలి వెళ్లిన జ్ఞాపకాలను తలుచుకున్నారు. తెలిసీ 7 తెలియని వయస్సులో తాము పడిన తగాదాలు, అలకలు, గ్రూపులు కట్టి,పంతాలు, పట్టింపులతో ఒకరికొకరు కొట్టుకునేలా చూసుకున్న' చూపులను గుర్తుకు తెచ్చుకుని, ముసిముసిగా నవ్వుకున్నారు.తాముఎదిగిన విదానాన్ని సహచరులకు గర్వంగా వివరించారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన నాటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.చివరిగా అక్కడకు సమీపంలోని రామశింగవరంలోని శ్రీకొండాలమ్మ తల్లి ఆలయాన్నిసందర్శించి, అమ్మవారిని దర్శించుకుని అక్కడే భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారీమేష్:వేట నాగ రాజు, కె.జగీవనరావు,పి.కాంతారావు, మల్లుల దుర్గాప్రసాద్, అడ పా బాలాజీ,దనలక్ష్మి,విజయలక్ష్మి,అన్నపూర్ణ,కళావతి,అపర, " దయామణి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మాతకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్





**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాడేపల్లిగూడెం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలోని వాసవి మాత ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ద్వారకా తిరుమల చిన్న వెంకన్న స్వామిని దర్శించుకుని వాసవి ఇంజనీరింగ్ కళాశాల వారి కోరిక మేరకు కళాశాలకు వెళ్లి వాసవి మాత ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నట్లుగా శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తెలియజేశారు. దేవాలయం విశిష్టత, పూజాదీ క్రతువులు తెలిసి అమ్మవారిని దర్శించుకోవడం ఆనందదాయకమైన అన్నారు. ముందుగా ఆలయ పురోహితులు శ్రీ రామ్ తాతయ్యకు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా వేదమంత్రాల నడుమ ఆలయ ప్రదక్షణ చేశారు. శ్రీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొర్లేపర రాము, కోశాధికారి భోగవిల్లి రమేష్, ఆలయ కార్యదర్శి ఆలపాటి సత్యనారాయణ పూర్వాధ్యక్షులు పేరూరి కాశయ్య, కొనగల్ల హరినాథ్ ఆర్యవైశ్య సంఘ ముఖ్యసభ్యులు సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం పండిత సత్కారం చేశారు.

ఆలయం విశిష్టత వెండి రథం నిర్మాణము,అమ్మవారి పూజా కార్యక్రమాలు తదితర విషయాలు పేరూరు కాశయ్య కొర్లపర రాము, కొనకళ్ల హరినాథ్ వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ పద్మనాభం మురళి,వాసవి క్లబ్ అధ్యక్షుడు వసుమర్తి అనిల్, సమయం అంతలో వైకుంఠం, సన్నిధి సూరి నారాయణమూర్తి, ఏన్ కే రవి, మండవల్లి చెన్నా నాగేంద్రరావు, చెక్క ఉమా, బద్రి, ఆంజనేయులు, పులవర్తి మల్లికార్జున, రాంపండు, పవన్, కొత్త శివకుమార్ పలువురు ఆర్యవైశ్య సంఘం డైరెక్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోవడంపై అన్నదాతలు ఆగ్రహం

– బొమ్మిడి సొసైటీ వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల ధర్నా
– ఏపి రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్



**ఉంగుటూరు,మేజర్ న్యూస్ :** మా ధాన్యం కొనుగోలు చేయండి.. లారీల్లో లోడ్ చేసిన ధాన్యం మిల్లులకు పంపండి.. ధాన్యం కొనుగోలు టార్గెట్స్ పెంచండి.. మాకు గోనె సంచులు ఇవ్వండి అంటూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో బొమ్మిడి సొసైటీ వద్ద ఆదివారం సాయంత్రం రైతులు, కౌలు రైతులు ధర్నా నిర్వహించారు. లారీల్లో లోడ్ చేసిన ధాన్యం గత మూడు రోజులుగా టార్గెట్స్ లేవనే పేరుతో మిల్లులకు తరలించకపోవడంతో అన్నదాతల ఆగ్రహం వ్యక్తం చేస్తూ లారీలు వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. రైతుల వద్ద ఉన్న ధాన్యం పూర్తిగా కొనుగోలు చేసే ఆదుకోవాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు లక్ష్యం పేరుతో రైతులు, కౌలు రైతుల నుండి ధాన్యం కొనుగోళ్లు నిలిపివేయడం అన్యాయం అని విమర్శించారు. జిల్లాలో రబీలో 4 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం ఉత్పత్తి అంచనా కాగా 2 లక్షల 20వేల టన్నులు ధాన్యం మాత్రమే కొనుగోలు చేసి ప్రభుత్వం చేతులెత్తేయడం తగదన్నారు. రైతుల ఆందోళనకు దిగివచ్చి మరో 30 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం టార్గెట్ పెంచినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రకటించడం హర్షనీయమన్నారు. బొమ్మిడిలో నిలిచిపోయిన 10 లారీల ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధాన్యం రైతులు ఊడిమూడి దానియేలు, మరుకుర్తి ధనుంజయ రావు, లంక వెంకటేశ్వరరావు,నక్కా సత్యనారాయణ, సాధనాల శ్రీనివాసరావు, ఎం శివప్రసాద్, ఎం సోమేశ్వరరావు, ఎం గణపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయ పునః నిర్మాణ భూమి పూజ కార్యక్రమం





**పోలవరం,మేజర్ న్యూస్ :** పోలవరం పంచాయతీ బెస్తావీదిలో 125 సంవత్సరాల క్రితం నిర్మించిన శ్రీ జానకీ సమేత రామచంద్రస్వామి ఆలయ పునఃనిర్మాణ భూమి పూజ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాల దంపతులు సామూహికంగా విఘ్నేశ్వర పూజలు భూమి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు పాయల శ్రీను, వెంకన్న, మాబు, కేతా దేవకి, ఇల్లా రంగా, ఇల్లా వెంకటేశ్వరరావు, అయ్యల రాంబాబు, విశ్రాంత ఉపాధ్యాయులు ఆనం దరావు, బ్యాటరీ పోశి, జనసేన నాయకులు గునపర్తి చిన్ని చెల్లింకుల రాఘవులు, తెలగంశెట్టి రవి దంపతులు, అర్చక బ్రాహ్మణులు ర్యాలి చంద్రశేఖర్ పాల్గొన్నారు. నూతనగూడెం శ్రీ దత్త వెంకటేశ్వరస్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు ఆలయ స్థాపకులు వేపకాయల వెంకన్నబాబు అర్చకులు శేఖర్ ఆధ్వర్యంలో ప్రారం భమయ్యాయి.

## 10లో అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభావంతులకు సన్మానం



పెదవేగి,మేజర్ న్యూస్: విద్యార్థి జీవితంలో పది అత్యధిక ప్రాధాన్యం ఉందని యూటీఎఫ్ నాయకులు అన్నారు. పెదవేగి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభతో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి పాఠశాలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు శాలువా, జ్ఞాపికలను అందించి, అభినందించారు. ఈ సందర్భంగా విజయరాయి పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అత్యధిక మార్కులు (572) సాధించిన ఇ.వాసంతిని సత్కరించారు. యూటీఎఫ్ నాయకులు వి.వెంకటరమణ, ఎం.లక్ష్మీనారాయణ,ఎ.నాగరాజు,బి.వెంకటేశ్వరరావు,కె.నరేంద్ర బి.రామారావు. సీహెచ్ శ్రీనివాసరావు, డిలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 'పాకా'కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయకర్



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ నుండి రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన పాక వెంకట సత్యనారాయణ ని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూపాక వెంకట సత్యనారాయణ దేశానికి, రాష్ట్రానికి, ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమానికి తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంబర్ మన్నారు స్వామి దేవస్థానంలో తెప్పోత్సవం



**నరసాపురం,మేజర్‌న్యూస్:** శ్రీ ఆదికేశవ ఎంబర్ మన్నారు స్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు, తిరు నక్షత్ర ఉత్సవాలలో భాగంగా ఆదివారం తెప్పపై శ్రీ ఆదికేశవస్వామి,మాల్వాల్ మహాముని, రామానుజా చార్యులుస్వామి వారి పుష్కరిణి తెప్పోత్సవము జరిగింది. పల్లకిలో అగ్రహారంఉత్సవం,తీర్థ ప్రసాద వినియోగములు జరిగాయి. పుష్కరిణి లో స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్దసంఖ్యలో వచ్చారు.దేవస్థానం నందు జై శ్రీమన్నారాయణజైరామానుజ అంటూ భక్తుల నామ స్మరణలతో మారుమోగింది.తెప్పోత్సవం కార్యక్రమం పుప్పాల ఆదినారాయణ కుమారులు పుప్పాల వెంకట కృష్ణ మోహన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ పుప్పాల వెంకటకృష్ణారావు, కార్య నిర్వహణ అధికారి ఆర్‌వివిఎస్ రామచంద్ర కుమార్,స్థానాచార్యులు కె.వెంకటచార్యులు, ప్రధాన అర్చకులుపెద్దింటిమోహన్ రామాచార్యులు.అర్చకులు, సిబ్బంది టీ వెంకటేశ్వరరావు భక్తులు పాల్గొన్నారు.

## షిర్డీ సాయినాథుని దివ్య ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

– ఆర్టీసీ జోనల్ చైర్మన్ అప్పలనాయుడు



**భీమవరం,మేజర్ న్యూస్ :** స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో దివ్యశ్రీ మల్లినీడి సత్యనారాయణ మూర్తి స్మృత్యర్థం వారి కుమారుడు మల్లినీడి తిరుమలరావు(బాబీ) వారి కుటుంబ సభ్యులచే నిర్మించబడిన శ్రీ వెంకట సాయి బాబా మందిరంలో జరుగుతున్న చతుర్దశ (14వ) వార్షికోత్సవముల సందర్భంగా ఆదివారం జరుగుతున్న నవగ్రహ పూర్వక శ్రీనివాస సహిత సద్గురు సాయి ఆరాధన చతుర్వేద మంత్ర పారాయణకు ముఖ్య అతిథిగా ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు హాజరయ్యారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, త్రయాహ్నిక దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ షిర్డీ సాయినాథుని దివ్య ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం జరిగినభారీ అన్నసమారాధనలో పాల్గొన్నారు.

## పాడి రైతులకు నూరుశాతం న్యాయం కూటమి ప్రభుత్వ లక్ష్యం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** పాడి రైతులకు నూరుశాతం న్యాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా 50శాతం సబ్సిడీపై దాణా పంపిణీ చేస్తోన్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతోందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. ఇదేక్రమంలో పాడిరైతులకు 50శాతం సబ్సిడీపై సమీకృత దాణా పంపిణీ చర్యలు చేపట్టింది. 46వ డివిజన్‌లోని పశు వైద్యశాలలో ఆదివారం నిర్వహించిన సబ్సిడీ దాణా పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా పాడిరైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే చంటి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ విషయంపై ఇతర పార్టీలు చేసే రాద్ధాంతాలను బలంగా తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఎడి డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం, వెటర్నరీ అసిస్టెంట్ డాక్టర్ బి. జ్యోతి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# మా ధాన్యం వెంటనే కొనుగోలు చేయండి మహాప్రభో

– మల్లాపురం రైతు సేవా కేంద్రం వద్ద రైతుల ధర్నా
– అకాల వర్షాలకు తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



**ఏలూరు రూరల్,మేజర్ న్యూస్ :** అకాల వర్షాలతో ఇబ్బందులు పడుతున్నాం.. మా ధాన్యం వెంటనే కొనుగోలు చేయండి మహా ప్రభో అంటూ ఏలూరు రూరల్ మండలం మల్లాపురం రైతు సేవా కేంద్రం వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు,కౌలు రైతులు ఆదివారం "ధర్నా" నిర్వహించారు. మా ధాన్యం ప్రభుత్వం కొనాలంటూ నినాదాలు చేశారు. ముందుగా రైతు సంఘం నాయకులు బరకాలు కప్పి ఉన్న ధాన్యం బస్తాలను, ధాన్యాన్ని పరిశీలించారు. అకాల వర్షంతో బరకాలపై పడి ఉన్న నీళ్లను తోడి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక్క మల్లాపురం రైతు సేవా కేంద్రం పరిధిలో 1500 మెట్రిక్ టన్నుల ధాన్యం వరకు కల్లాల్లో ఉండిపోయిందన్నారు. కొనుగోలు లక్ష్యం పూర్తయిందని ధాన్యం కొనుగోళ్లు నిలిపివేయడంతో రైతులు, కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షం కురవడంతో కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని రక్షించుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారని చెప్పారు. బరకాల అద్దెలు,కూలీ ఖర్చులు పెరిగి రైతులు,కౌలు రైతులపై పెట్టుబడి ఖర్చుల భారం పెరిగిపోతుందన్నారు. ధాన్యం కొనుగోలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన అన్నదాతలు నష్టపోవాల్సి వస్తోందన్నారు. ధాన్యం కొనుగోలు లక్ష్యం వెంటనే పెంచి రైతులు, కౌలు రైతులు వద్ద ఉన్న పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదాడ శ్రీనివాసరావు, లంకా వెంకటరమణ, గొర్రెల రొయ్యా రావు, గుర్రాల శోభన్ బాబు, కండిబోయిన రమేష్,బత్తుల యేసు, బి. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడిన మారిన వెంకట్రావు

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్**




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ),ఏఐటియుసి ఆధ్వర్యంలో జట్లులాగుడు బండ్లసంఘ మాజీ అధ్యక్షులు మారిన వెంకట్రావు సంస్మరణ సభసంఘఅధ్యక్షుడు పుప్పాల కన్నబాబు అధ్యక్షతన దక్షిణపు వీధి నందు జరిగినది. మారిన వెంకట్రావు చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస డాంగే, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు,12వ డివిజన్ కార్పొరేటర్ క్రరి శ్రీనివాస రావు పూల మాలలు వేసి నివాళులు అర్పించించారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించి సంతాపాన్ని తెలియచేశారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన దేగా ప్రభాకర్ మాట్లాడుతూ ఏలూరు నగరంలో హమాలీ కార్మికుల హక్కుల కోసం సంఘం ద్వారా కార్మికులకు సమానమైన కూలి రేట్లు సాధించడం కోసం అనేక అగ్రిమెంట్లు సాధించిన గొప్ప నాయకుడని కొనియాడారు. జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ మారిన వెంకట్రావు అలుపెరుగని పోరాట కృషివలన ఏలూరు నగరంలో జట్లు లాగుడు బండ్ల సంఘం కార్మికులు న్యాయమైన కూలి రేట్లు పొందుతున్నారని తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే మాట్లాడుతూ ఏలూరు నగరంలో మారిన వెంకట్రావు కుంచే అప్పారావు సహకారంతో జట్లు లాగుడుబండ్ల కార్మిక సంఘాన్ని నిర్మాణం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడుపు కన్నయ్య,12వ డివిజన్ కార్పొరేటర్ క్రరీ శ్రీనివాస్ రావు ,సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్,మున్సిపల్ కార్మికుల రాష్ట్ర ఉపాధ్యక్షులు భజంత్రీ శ్రీనివాసరావు, ,ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్, ఐఎఫ్టియు నాయకులు రమణ,అడ్వకేట్‌వాకాడ రాజారావు,సిపిఐ నాయకులు అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా,కొల్లూరు సుధారాణి,గొర్లి స్వాతి,కొండేటి రాంబాబు, ఉప్పులూరి రవి,తెర్లాపుశ్రీను,ఎర్ర వెంకటేశ్వరరావు,లక్క పాము చిట్టిబాబు, జుజ్జువరపు సురేంద్ర,ఎఐటియుసి నాయకులు జట్లు లాగుడుబండ్ల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు 15 రోజులకు వేతనాలు,పే స్లిప్‌లు ఇవ్వాలి

**– 20ఉపాధి పనులు బంద్ చేయాలి : వ్యవసాయ కార్మిక సంఘం**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** మహాత్మ జాతియ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న కూలీల యొక్క సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ డిమాండ్ చేశారు. అదివారం నాడు స్థానిక అన్నే వెంకటేశ్వరరావు భవనంలో మే 20వ తేది ఉపాధి పనులు బంద్ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ముద్రించిన కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మరో ప్రక్క ఉపాధి కూలీలకు చట్టప్రకారం 15 రోజులకు ఒకసారి వేతనం, పే స్లిప్ ఇవ్వాలని చట్టంలో ఉన్న దానిని అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు టెంట్, మంచినీరు, మజ్జిగ వంటి సౌకర్యాలు కల్పించడం లేదని విమర్శించారు. మే 20 జరుగుతున్న ఉపాధి పనులు బందులో ఉపాధి కూలీలు మెట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు వ్యవసాయ కార్మికులు పేదలందరూ కలిసి రావాలని, ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.జివరత్నం జిల్లా ఉపాధ్యక్షులు ఏ.రవి, తామా ముత్యాలమ్మ, జి. వెంకట్రావు, సహాయ కార్యదర్శి కారం నాగ దుర్గ జిల్లా కమిటీ సభ్యులు ఏ.ప్రభాకర్, వై.సీత,ఎస్ సాయి కృష్ణ, ఎం.చలపతి, హెూలీమేరీ,సీనియర్ నాయకులు సత్తు కోటేశ్వరావు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ వాసవి మాత ఊరేగింపును జయప్రదం చేయండి



ఏలూరు,మేజర్ న్యూస్ : స్థానిక ఆర్ ఆర్ పేట వాసవి క్లబ్ ఏలూరు టౌన్ వారి ఆధ్వర్యంలో ఐదవ తేదీన సోమ వారం సాయం త్రం నుండి శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాల్లో భాగంగా వాసవి సత్రం అధ్యక్షులు జయ ప్రకాష్ ఇంటి దగ్గర నుండి అమ్మవారి ఊరే గింపు బయలుదేరును. అక్కడ నుండి పాదయాత్రగా జీవి మహల్,ఆర్ ఆర్ పేట వెంకటేశ్వర స్వామి దేవాలయం మీదగా వెంకటరమణ థియేటర్,పవర్ పేట నుండి 12 పంపులు సెంటర్ శ్రీ నూకాలమ్మ గుడి రోడ్డు,కొత్తపేట,ఆదివారపు పేట,లక్ష వారపు పేట రామాలయం గుడి దగ్గరకు మేళ తాళాలతో మంగళ వాయిద్యాల నడుమ భారీ యాత్ర జరుగుతుంది. కనుక అమ్మవారికి వారపోసి పసుపు, కుంకుమలను సమర్పించి ముక్కులను తీర్చుకోవాలని అధ్యక్షులు ఉప్పల దుర్గారావు సూచించారు. ఈకార్యక్రమంలో సెక్రెటరీ ఉప్పల నాగవెంకటేశ్వరరావు,ట్రెజరీ కుప్పం వెంకట సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే చింతమనేని





**పెదవేగి మెజర్ న్యూస్ :** వాతావరణంలో కలిగే మార్పుల వల్ల కురిసే అకాల వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని రైతులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు. పెదవేగి మండలం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతుల స్వీకరించిన ఎమ్మెల్యే సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా చింతమనేని మాట్లాడుతూ ఉపరిత ద్రోణుల వల్ల, సముద్ర తేమగాలుల ప్రభావం వల్ల రాష్ట్రంలో నెలకొన్న వాతావరణ పరిస్థితులు రీత్యా అకాల వర్షాలు సంభవించే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో దెందులూరు నియోజకవర్గం పరిధిలోని రెవెన్యూ, విద్యుత్, పోలీసు, వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ , నీటిపారుదల శాఖ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి సహా సంబంధిత శాఖల అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది పూర్తి సమన్వయంతో పని చేసి నష్టనివారణ చర్యలు చేపట్టాలని కోరారు. భారీ ఈదురు గాలులతో రహదారులపై చెట్లు విరిగి పడుతున్న ఘటనల నేపథ్యంలో ఎక్కడ ఎలాంటి అసౌకర్యం కలగకుండా కూలిన చెట్లను తక్షణమే తొలగించేలా, విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

# 6న భీమవరంలో జరిగే సిపిఎం సభను జయప్రదం చేయండి

**– మండల కార్యదర్శి కానేటి బాలరాజు**

**యలమంచిలి,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ స్థలాల్లో పేదల ఇళ్లను బుల్డోజర్ లతో నిర్ధాక్షణంగా కూల్చి వేయడాన్ని నిరసిస్తూ ఈనెల 6వ తేదీన సిపిఎం ఆధ్వర్యంలో భీమవరంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కానేటి బాలరాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక పత్రికా ప్రకటనవిడుదల చేశారు. ఉండి నియోజకవర్గంలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పేదల ఇళ్ళను నిర్ధాక్షణంగా కూల్చి వేస్తున్నారని దానికి నిరసనగా మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు గరగపర్రు రోడ్డు లోని డీమార్ట్ ఎదురుగా బహిరంగ సభ ను జరపనున్నామని పేర్కొన్నారు. ఈ సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం, బి బలరాం, సిపిఎం జిల్లా కార్యదర్శి జె ఎన్ వి గోపాలన్‌లు ఇతర నాయకులు హాజరు కానునట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు సిపిఎం పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని బాలరాజు కోరారు.

# కుష్టు వ్యాధిగ్రస్తులకు భోజనం ఏర్పాటు చేసిన పళ్లెం ప్రసాద్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** మాజీ ఫారెస్ట్ డైరెక్టర్ వైఎస్ఆర్సిపి నాయకులు పళ్లెం ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక హనుమాన్ నగర్ లోని లెప్రస్ కాలనీలో కుష్టు వ్యాధిగ్రస్తులకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 80 కుటుంబాలకు బిర్యానీ,చికెన్ కర్రీ అందజేశారు.

# నేడు జిల్లా కలెక్టరేట్ నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**భీమవరం,మేజర్‌న్యూస్ :** మే 5 సోమవారం భీమవరం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం యధా విధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. డివిజన్, మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డివిజన్, మండల స్థాయి అధికారులు అందరూ విధిగా హాజరుకావాలని తెలిపారు.

## 6వ రోజు ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు 6వ రోజు ఎంతో ఆహ్లాదంగా, ఉత్సా హంగా జరుగుతున్నాయని డిప్యూటీ లైబ్రేరియన్ ఏ.నారా యణ రావు తెలిపారు. ఆదివారం ఆయన ఈ శిక్షణా తరగతు లను పర్యవేక్షించారు. రిసోర్స్ పర్సన్ డి.శ్రీవల్లి విద్యార్థులకు యోగాక్లాసులు, నీతికథలుచదివించడం జరిగింది. ప్రముఖ నృత్యకళాకారులు వై.ఫణి కాంత్ విద్యార్ధులకు అనేకరీతిల్లోన్నృ త్యాలుపై శిక్షణ ఇవ్వడం జరిగింది. యుటీయఫ్ జిల్లా అధ్యక్షులు ముస్తాఫా ఆలీ,విద్యార్ధులకు మీపాఠ శాలల్లో అకాడమిక్ పుస్తకాలతో పాటుగా గ్రంథాలయానికి వచ్చి ఇక్కడ పుస్తకాలు కుడా చదవాలి. ఈ సమ్మర్‌క్యాంప్ నందు అనేక అంశాల్లో ఉచితంగా రిసోర్స్ పర్సన్లు వచ్చి పేపరు క్రాఫ్ట్,ఆటలు, పాటలు, కథలు, కథనాలు, సృజనాత్మక నృత్యాలు,జనరల్ నాలెడ్జ్,గణితం, తరగతులు ఉచితంగా నేర్పిస్తున్నారు. ఇవన్నీ నెర్చుకుని మీ తోటి వారికీ కుడా తెలియజెయ్యాలి. మంచి విజ్ఞానవంతులుగా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లైబ్రేరియన్ వీటీ.సందీప్ కమార్,ఎమ్.డి. అస్లాం పాషా, బివీఎస్.లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా దర్శకరత్న దాసరి జయంతి వేడుకలు

**– నివాళులు అర్పించిన మంత్రి డా.రామానాయుడు**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** స్వర్గీయ దాసరి నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక కెనాల్ రోడ్‌లో దాసరి నారాయణరావు కాంస్య విగ్రహానికి మంత్రి నిమ్మల రామానాయుడు పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగంలో దాసరి ఖ్యాతి ఉభయ తెలుగు రాష్ట్రాలకే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పొందారన్నారు.సినీ దర్శకుడిగా, రచయితగా, నిర్మాతగా దాసరి సుస్థిర స్థానం సంపాదించుకున్నారు అన్నారు.ఆయన తీసిన సినిమాలు మంచి సందేశంతో పాటు సమాజాన్ని చైతన్యపరిచాయని తెలిపారు. దాసరి గురించి భావితరాలతో పాటు భవిష్యత్ తరాలు గుర్తుండేలా తన వంతు కృషి చేస్తానని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి అభిమానులు వంగా నరసింహారావు, యర్రంశెట్టి వెంకటరత్నం, పెచ్చెట్టి బాబు, జీవి, కోడి విజయ భాస్కర్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు,జక్కంపూడి కుమార్, కొల్లి కొండ ప్రసాద్, తాళబత్తుల వెంకటేశ్వరరావు,పి. నాగలింగేశ్వరరావు, గుడాల హరిబాబు,ఎంఎన్‌విసాంబశివరావు, చుండూరి శ్రీరంగనాయుడు, చినిమిల్లి గణపతి రావు, కానూరు ప్రభాకర్, వీరా పోతన,అందే కోటి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల వినియోగం పై ప్రత్యేక అవగాహన : డీఎస్పీ



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** ఆగిరిపల్లి వ్యాపారస్తుల అసోసియేషన్ సభ్యులతో ఆదివారం సీసీ కెమెరాల వినియోగం పై నూజివీడు డీఎస్పీ కె.వి.వి.ఎన్.వి ప్రసాద్ స్థానిక పోలీస్ స్టేషన్లో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నేర నిరోధనలో సీసీ కెమెరాల కీలక పాత్రను వివరించి, ప్రతి వ్యాపార స్థలంలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు అవసరమని నూజివీడు డిఎస్పి సూచించారు.ప్రజల రక్షణ కోణంలో వీటి ప్రాముఖ్యతను వివరిస్తూ, షాప్ యజమానులందరూ తమ సౌకర్యం మేరకు కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి డీఎస్పీ తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణపై దృష్టిసారిస్తూ, షాపుల ముందు రోడ్డుపై వాహనాలను నిలపడం వల్ల ఏర్పడుతున్న అసౌకర్యాన్ని వివరించారు.రహదారులు ఇరుకుగా ఉండటంతో, బైక్‌లు ,ఆటోలు రోడ్లపై నిలిపే ప్రక్రియను తగ్గించి, ట్రాఫిక్‌కు ఆటంకం కలుగకుండా చూడాలని, సైబర్ నేరాల పెరుగుతున్న, ప్రమాదాల నేపథ్యంలో, సైబర్ క్రైమ్స్ పై అవగాహనను కలిగిస్తూ, ఎవరైనా బాధితులులైతే వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేసి, ఫిర్యాదు చేయాలని అన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలోఎస్ఐ శుభ శేఖర్, ఎఎస్ఐ తారక్ నాయక్,మర్చెంట్స్ ఛాంబర్ అసోసియేషన్ సభ్యులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 25న పైళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవం

**– రూ25 వేలు విరాళం అందించిన విప్ బొలిశెట్టి శ్రీనివాస్**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ క్యాంప్ కార్యాలయంలో మే 25 వ తేదీన జరగబోయే ప్రత్తిపాడు గ్రామ దేవత పైళ్ళమ్మ అమ్మవారి జాతర సందర్భంగా మహోత్సవము వేడుకల సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జాతర మహోత్సవం ఊరంతా కలిసికట్టుగా చేసుకోవాలని, పైళ్ళమ్మ అమ్మవారి కృప ప్రతి ఒక్కరికి ఉండాలని, ఇటువంటి జాతరలు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోని జరగాలని కోరుకుంటునాన్నని ఆయన అన్నారు.ఈ సందర్భంగా జాతర మహోత్సవం ఖర్చుల కొరకు తన వంతుగా రూ.25 వేల రూపాయలు విరాళంగా అందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా తమ ఇష్టం దైవ జాతర కొరకు గ్రామంలో ప్రతి ఒక్కరు గ్రామ దేవత కమిటీ సభ్యులకు విరాళాలు ఇవ్వాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుల్లా బాబి, చెరుకూరి సోమశేఖర్, మరి అప్పారావు, మట్టా రాంబాబు, వీరల సత్యనారాయణ,వీరల నాగేశ్వరరావు, బత్తుల పాండు, తదితరులు పాల్గొన్నారు.

# కోకోనట్ మర్చంట్‌ల నూతన కార్యవర్గం ప్రమాణం

**– ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి రామానాయుడు**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** కొబ్బరి పంట అనేది కేవలం వ్యాపారపరంగా మాత్రమే కాకుండా పూజా కార్యక్రమాలలో, వివాహాది శుభకార్యములలో, దేవాలయాల్లో వినియోగిస్తారని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ది. పాలకొల్లు కోకోనట్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘ భవనమునందు ఆదివారం నిర్వహించిన 53వ వార్షికోత్సవ వేడుకలకు మరియు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా మంత్రి రామానాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల్లో వరి సాగు తరువాత కొబ్బరి సాగు అధికంగా ఉంటుందని ఇంటి సభ్యులతో పాటు కొబ్బరి మొక్కను కూడా పెంచాలనేవారని మంత్రి గుర్తు చేశారు. కార్యక్రమానికి ముందుగా నూతన కార్యవర్గం చేత మంత్రి ప్రమాణ స్వీకారం చేయించారు. సంఘ అధ్యక్షునిగా వరుసగా రెండోసారి కటారి నాగేంద్ర కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. గౌరవ అధ్యక్షులుగా మాటూరి వీర వెంకట నరసింహ మూర్తి, ఉపాధ్యక్షులుగా చివటపు నాగేశ్వరరావు, కుందురు వెంకట్రామయ్య, లంకలపల్లి సత్య రమేష్, కార్యదర్శిగా మాటూరి రామకుమార్, కోశాధికారిగా దేవరపు శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా కొండేటి శ్రీనివాస్, అదనపు కోశాధికారిగా గుండుమోగుల నాగేశ్వరరావు తదితరులు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం మంత్రి రామానాయుడుతో పాటు నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు కారుమూరి నరసింహరావు, ఉపాధ్యక్షులు దేవరపు లక్ష్మినారాయణ, గవర సూర్యనారాయణ, కొల్లి నరసింహమూర్తి, కొండేటి సూర్యనారాయణ, సంఘ ప్రతినిధులు సభ్యులు పాల్గొన్నారు.

# రైతు,కూలీ సమస్యలపై పోరాడతాం



**వేలేరుపాడు,మేజర్ న్యూస్ :** రైతు,కూలీ సమస్యల సాధన కొరకు పోరాడతామని సీపీఐ మాస్ లైన్ పార్టీ జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్కే గౌస్ అన్నారు.ఆదివారం వసంత వాడ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ స్వామి నాథన్ కమిటీ సిఫార్సు మేరకు పంటలను చట్ట బద్ధం చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మార్కెట్ చట్టంను రద్దు చేయాలని,ఉపాది కార్మికులకు 200 రోజులు పని కల్పించి ఒక్క రోజు పనికి 600 రు.లు చెల్లించాలని డిమాండ్ చేశారు.విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని పేర్కొన్నారు.ఈ నెల8న ఏలూరు కలెక్టర్ కార్యాలయం వద్ద రైతు సమస్యలపై ధర్నా నిర్వహంచనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో సిరికొండ రామారావు, ముత్యాల రావు,సర్పంచ్ లు కట్టం రాంబాబు, సోడే విజయ,ఎంపిటిసి కట్టం రత్తమ్మ, వీరాస్వామి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి ‘నాదెండ్ల ’

**– ప్రమాద బాధితులకు అండగా నిలిచిన ‘మనోహర్ ’**





**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** విజయవాడ నుండి కాకినాడ వెళ్తున్న ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లి అడ్డరోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాన్ని చూసి మానవత్వం చాటుకున్నారు. జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని ఇన్నోవా కారు ఢీకొనడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాదాన్ని గమనించిన మంత్రి వెంటనే తన వాహనం ఆపి గాయపడిన వ్యక్తులకు సహాయం అందించారు. అంబులెన్స్ కు కాల్ చేసి ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. అంతేకాదు, తన కాన్వాయ్‌లోని ప్రోటోకాల్ వాహనాన్ని అంబులెన్స్‌కు ఎస్కార్ట్ వాహనంగా ఉపయోగించి వేగంగా ఆసుపత్రికి చేరేలా చేశారు. ఏలూరు జిల్లా ఎస్పీకి స్వయంగా ఫోన్ చేసి గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# చిన్న వెంకన్న ఆలయ సన్నిధిలో నటుడు బాలాజీ



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి ఆదివారం ఉదయం తెలుగు సినీ నటుడు బాలాజీ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేసి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను అందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆధారంగా జూన్ నెలలో ద్వారకాతిరుమలలో సినిమా షూటింగ్ ప్రారంభిస్తు న్నామన్నారు. అందు నిమిత్తం షూటింగ్ సమయంలో ఏ విధమైన ఆటంకాలు కలుగకుండా ఉండాలని స్వామి వారిని దర్శించుకుని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.